# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

పుట్టింటికి వెళ్లి పదిరోజుల తరువాత ఈ ఉదయమే తిరిగి వచ్చిన స్వర్ణకు భర్త సెలవు పెట్టకుండా ఆఫీసుకు వెళ్లిపోవడంతో చెప్పలేని వెలితిగా ఉంది.

తను ఎప్పుడు పుట్టింటికి వెళ్లినా తను వచ్చిన రోజు ఆఫీసుకు సెలవు పెట్టేస్తాడు శ్రీకాంత్.

తను లేని సమయంలో అనుభవించిన విరహాన్నంతటినీ ఆ రోజు వడ్డీతో సహా తీర్చేసుకుంటాడు.



## శిక్ష

**-జొన్నకూటి మార్టిన్‌ఫిన్‌లె**

ఆ రోజు పగలే రాత్రి అయిపోతుంది. అలాంటిదీ రోజు ఇన్‌స్పెక్షన్ ఉందని ఆఫీసుకు వెళ్లిపోవడంతో ఏదో మిస్సయిన భావన. చేసేదేమీ లేక తీరి క:గా సూట్‌కేసులోంచి బట్టలు తీసి బీరువాలో సర్దుకుంటోంది స్వర్ణ.

"ఏమిటీ భర్తను వదిలి మరీ ఇన్ని రోజులు ఉండిపోయావు!" అంటూ లోపలికి వచ్చింది వనజ.

"ఎప్పుడోగానీ వెళ్లనుకదా. మావాళ్ళు ఉండమని బలవంతం చేసారు" చెప్పింది స్వర్ణ.

"అది నిజమేననుకో. అలా అని భర్తను ఒంటరిగా వదిలి..." అంది వనజ స్వర్ణకేసి చూస్తూ.

వనజ ఉద్దేశ్యం అర్ధమయిన స్వర్ణ "ఆయన అలాంటివారు కాదు" అంది తేలిగ్గా నవ్వేస్తూ.

వనజ పెదవి విరిచింది.

"మన ఆడవాళ్లంతా ఇంతే. నేనూ నా భర్త శ్రీరాముడనే అనుకున్నాను. ఆ నమ్మకమే నన్ను నట్టేట ముంచింది. నేను పుట్టింటికి వచ్చినప్పుడు ఇంకెవ రినో మరిగాడు. ఆ విషయం తెలిసి నిలదీస్తే "ఆమెని వదిలేది లేదు. నీ ఇష్టం వచ్చింది చేసుకో" అన్నాడు. చూస్తున్నావుగా. అతడ్ని వదిలి చాలా కాలంగా పుట్టింట్లోనే వుంటున్నాను" అంది.

"నిజమేగానీ అందరు మగాళ్లూ అలాగే ఉంటారని ఎందుకనుకోవాలి" అంది స్వర్ణ భర్తమీద నమ్మకంగా.

వనజ శుష్కంగా నవ్వింది.

"నిజమే. మరీ అంత నమ్మకమూ పనికిరాదు. నమ్మకం ఉన్నచోటే నమ్మ కద్రోహానికి తప్పక అవకాశం వుంటుంది" అంది.

"ఇంతకూ ఏమిటి నువ్వంటున్నది" అంది స్వర్ణ, వనజ ఏం చెప్పబో తోంది బోధపడక.

"రెండురోజుల క్రితం మీ ఆయన ఇంటికి వచ్చేటప్పటికి రాత్రి పదయింది తెలుసా" అంది వనజ.

ఏం వినాల్సి వస్తుందోనని ఎదురుచూసిన స్వర్ణ తేలిగ్గా ఊపిరి పీల్చు కుంటూ-

"ఆఫీసులో పని ఎక్కువగా ఉండి వుంటుంది" అంది.

వనజ తల అడ్డంగా ఊపుతూ "ఆరోజు మీ ఆయన ఐదు దాటిన తరు వాత జగదాంబ థియేటర్ సెంటర్‌లో కనిపించారు. స్కూటర్ మీద ఆయన వెనుక ఎవరో ఒకామె ఉంది. బజారు నుండి ఆటోలో ఇంటికి వస్తూ చూసాను. అనుమానం వచ్చి ఇంటికి వచ్చిన దగ్గర్నుంచి మీ ఆయన ఎప్పు డొస్తాడా అని నిఘా వేసి మరీ కూర్చున్నాను. రాత్రి పదయింది" అంది గోళ్ల వంక చూసుకుంటూ.

స్వర్ణకు గుండెల్లో రాయిపడింది.

"అంటే ఆమెతో కలసి సినిమాకు వెళ్లారంటావా?" అడిగింది బేలగా.

వనజ నవ్వింది.

"భార్యాభర్తలు దూరంగా ఉన్నప్పుడు ఆడదానికైతే దురాలోచన రాదు గానీ మగాడికలా కాదు. ఎంతైనా మగబుద్ధి. నీ మేలుకోరి చెబుతున్నాను. అలా అని ఇంటి గొడవ రచ్చకీడ్చుకోకు. భార్యాభర్తల మధ్య సమస్య వస్తే సున్నితంగా, సౌమ్యంగా పరిష్కరించుకోవాలి" అంటూ లేచింది వనజ.

వనజ తన భర్త ప్రవర్తన విషయంగా చేసిన హెచ్చరిక గుబులు రేపుతుంటే దిగులుగా మంచంమీద వాలిపోయింది స్వర్ణ. తన భర్త పరాయి స్త్రీతో కలసి సినిమాకు వెళ్లాడా?

అసలు అంత దగ్గరగా మసిలే ఆడవాళ్లెవరున్నారు? వనజ చెప్పినదానిని బట్టి చూస్తే తన భర్త పక్కదారులు పట్టే అందరిలాంటివాడేనా? ఆలోచనలతో అల్లకల్లోలమైపోయింది మనసు.

తన భర్త తనని కాకుండా మరో స్త్రీని ఆశిస్తున్నాడన్న నిజాన్ని ఆమె తట్టు కోలేకపోయింది.

***

ఆ రాత్రి పడగ్గదిలో భర్త తనని దగ్గరకు తీసుకోబోతుంటే దూరం జరిగిపో యింది.


"ఆఫీసులో పని ఉండబట్టేకదా లేకపోతే..." అతడి మాటలు పూర్తి కాక ముందే-

"మూడురోజులక్రితం మీరు ఇంటికి వచ్చేటప్పటికి రాత్రి పదయింది అవునా?" అడిగింది స్వర్ణ.

'తను రాత్రి పదిగంటలకు వచ్చిన విషయం స్వర్ణకెలా తెలిసింది?' అను కుంటూనే తలూపాడు శ్రీకాంత్.


"ఆరోజు ఎక్కడికెళ్లారు?"

భార్యకేసి ఆశ్చర్యంగా చూసాడు శ్రీకాంత్. ఆమె ఇదివరలో ఎన్నడూ



## నిర్వచనం

'హృదయం ఎక్కడున్నాదీ...నీ చుట్టూనే తిరుగుతున్నాదీ' అంటూ గజినీ చిత్రంలో అసిన్ వెంట పడిన సూర్య ఇప్పుడు తన హృదయాన్ని జ్యోతిక కాజేసిందని చెబుతున్నాడు. జ్యోతికని వివాహమాడబోతున్న సందర్భంగా సూర్య ఈమధ్య పాత్రికేయులతో ముచ్చటిస్తూ ప్రేమ గురించి వివరించాడు. సూర్య అభిప్రాయం ప్రకారం ప్రేమ ఎలాంటి షర తులకు, శారీరక ఆకర్షణలకు లొంగదంటున్నాడు. భార్యభర్తల మధ్య ఎలాంటి కమ్యూనికేషన్ గ్యాప్ ఉండకూడదని చెబుతున్నాడు.



ఇలా ప్రశ్నించలేదు.

"మిమ్మల్నే మాట్లాడరేం?" గద్దించినట్లుగా అడిగింది.

"సినిమాకు"

"ఎవరితో?"

"ఎవరితోనో ఎందుకు వెళతాను. ఒక్కడినే" ఆమెకేసి క్రీగంట చూస్తూ చెప్పాడు.

"ఆహా...మరి ఆ రోజు మీతోపాటు స్కూటర్‌మీద ఉన్నదో?"

భార్య గొంతులో ధ్వనించిన శ్లేషకు శ్రీకాంత్ ఖంగుతిన్నాడు.

'ఈ విషయం స్వర్ణకెలా... అంటే ఆమె తనపై నిఘా ఉంచి ఊరెళ్లిందా?'

"ఏం మాట్లాడరు?" అతడికేసి తీక్షణంగా చూస్తూ అడిగింది.

"ఆమె నా కొలీగ్. అత్యవసరంగా ఇంటికి వెళ్లాల్సి ఉంది కొంచెం లిఫ్ట్ ఇవ్వండి అని అడిగితే ఇంటి దగ్గర డ్రాప్ చేసాను" చెప్పాడు.

స్వర్ణ ఇంకేం మాట్లాడలేదు.

అతనినుంచి అంతకుమించి జవాబు రాదని తెలిసినదై మౌనంగా ఉండిపోయింది.

అతడేమనుకున్నాడో అతడూ మరి మాట్లాడే ప్రయత్నం చేయలేదు.

వారిద్దరి మధ్య నిశ్శబ్దం రాజ్యమేలింది.

నిదుర లేకుండా తెల్లారాల్సిన రాత్రి నిశ్శబ్దంగా తెలవారిపోయింది.

***

మరుసటిరోజు ఉదయం పదకొండు గంటలప్పుడు బయటకొచ్చిన స్వర్ణకు కారిడార్‌లో పక్కింటి పిల్లలతో ఆడుతూ వనజ కనిపించింది. "ఓసారిటు వస్తావా" అని పిలిచింది.

"నువ్వన్నది నిజమే. కానీ లిఫ్ట్ అడిగితే ఇంటి దగ్గర డ్రాప్ చేసాను. సినిమాకు నేనొక్కడినే వెళ్లాను అంటున్నారు" అంది స్వర్ణ.

వనజ నవ్వింది.

"తాటిచెట్టుకింద కూర్చుని పాలు తాగడం అంటూ జరుగుతుందా? మీ ఆయన చెప్పేదీ అలాగే ఉంది. సినిమా థియేటర్ దగ్గర ఎవరో ఆడమనిషితో కనిపించినవాడు ఆమెతో సినిమాకు పోలేదంటే ఎలా నమ్మేది? తప్పుడు పని చేసే ఏ మగాడైనా సరే రెడ్‌హ్యాండెడ్‌గా దొరికేంతవరకూ తప్పించుకోవాలనే చూస్తాడు. నమ్మామా నట్టేట ముంచుతారు" అంది వనజ.

ఆమె మాటల్లో అసత్యమేమీ కనిపించలేదు. తన సంసారంలో చిచ్చు రేగింది.

అది రగులుకోకముందే అణచివేయాలి. భర్తను అదుపులో పెట్టుకోవాలి. కానీ ఎలా?

అదే వనజను అడిగింది.

"వెరీసింపుల్. ఎట్టి పరిస్థితుల్లోనూ అతడిని నీ దరి చేరనివ్వకూడదు. అంతేకాదు, ఆ ఆడ కొలీగ్‌ను ప్రస్తావనకు తెస్తూ ప్రతిక్షణం అశాంతికి గురి చేయాలి. ఆ చికాకుతో నీ భర్త నలిగిపోవాలి. దాంతో ప్రియురాలి దగ్గర ప్రశాంతంగా ఉండలేడు. ఎందుకొచ్చిన గొడవ అనుకుంటూ ఇక దానికి గుడ్‌బై చెప్పేస్తాడు" సలహా ఇచ్చింది వనజ.

వనజ సలహాని ఆ రోజే అమల్లో పెట్టదల్చుకుంది స్వర్ణ.

ఠంచనుగా ఐదింటికి ఇంట్లో ఉండే భర్త ఆ రోజు ఐదున్నరైనా రాలేదు. ఆరు...ఆరున్నర.. ఏడైపోయింది. ఎదురుచూసి చూసి స్వర్ణలో అసహనం పెరిగిపోయింది.

ఎక్కడెక్కడ తిరుగుతున్నాడో ఆ వగలాడితో అనుకుంటుండగా వచ్చాడు భర్త.

"ఐదింటికే ఆఫీసు ఐపోతుందికదా. ఇంతసేపు ఏం చేస్తున్నారు? దానితో కలసి ఎక్కడెక్కడ తిరిగి వస్తున్నారు?" అసలే అనుమానం దానికితోడు ఎదురుచూపులతో విసిగిపోయిన స్వర్ణ అరిచేసింది.

"స్వర్ణ పిచ్చిదానిలా మాట్లాడకు. బిహేవ్ యువర్ సెల్ఫ్"

"మీ బిహేవియర్ బావుంటే కదా"

"స్వర్ణా! నువ్వు ఊహించుకుంటున్నలాంటిదేమీలేదు. లేనిపోనివి ఊహించుకుంటూ రాద్ధాంతం చేయకు. నన్ను నమ్ము" సౌమ్యంగా నచ్చచెప్పాలని చూసాడు శ్రీకాంత్.

"నమ్మానండీ. నమ్మినందుకే కదా నమ్మకద్రోహానికి ఒడిగట్టారు. అసలు నాలో లేనిది దానిలో ఏముందని?"

"స్వర్ణా! చెబుతుంటే నీక్కాదూ. ఎందుకిలా ప్రవర్తిస్తున్నావు?"

"మీ ప్రవర్తననుబట్టే"

"అంటే నన్ను అనుమానిస్తున్నావా? ఆఫీసు పని వత్తిడిలో విసిగి ఇంటికి వచ్చినవాడ్ని ఎందుకిలా వేధిస్తావు?"

చేతిలోని టిఫిన్‌బాక్స్, ఫైలు కోపంగా విసిరిగొట్టి బెడ్రూమ్‌లోకి వెళ్లి

## కంచు యుగంలో మనుష్యులు

మూడువేల సంవత్సరాల క్రితం మనుష్యులెలా బ్రతికారో, ఏం తినేవారో, ఎలాంటి వస్త్రాలు ధరించేవారో, ఎటువంటి ఇళ్లల్లో ఉండేవారో రెండేళ్లపాటు పరిశోధన చేసి అలాగే జీవించాలని ఓ ప్రాజెక్టుని తయారు చేసింది ఓ జర్మనీ కుటుంబం. గొప్పింజన్ అనే ఊళ్లో ఉంటున్న 47 సంవత్సరాల బోర్న్‌గ్రెయిబర్, భార్య 46 సంవత్సరాల ఒట్టో, కూతురు 15 సంవత్సరాల అనా, 13 సంవత్సరాల కొడుకు స్టెఫెన్‌లతో కలసి ఈ కుటుంబం అచ్చు కంచు యుగంలో మనుష్యులెలా బ్రతికారో, అప్పటి పనిముట్లు, పాత్రలు వాడుతూ పదిరోజులపాటు మ్యూజియంలో ఒక ప్రదర్శనశాలలో గడుపుతారట. దీనితో ఆ మ్యూజియానికి సందర్శకుల ఆసక్తి పెరుగుతుందని ఆ కుటుంబ సభ్యులు భావిస్తున్నారు.

## ఏ దేశమేగినా...

వేరే దేశానికి వెళ్లినా మన చెడు సాంప్రదాయం పోలేదని ఇటీవల రష్యాలో ఓ హిందూ కుటుంబం నిరూపించింది. సజ్జన్‌శర్మ అనే వ్యాపారవేత్త రాంచీకి చెందిన 27 సంవత్సరాల అంబికను పెళ్లాడి రష్యాకు తీసుకువెళ్లాడు. భర్త, అత్తమామల వరకట్న వేధింపులు భరించలేక విసిగిపోయిన అంబిక వాళ్ల 10వ అంతస్తు నుంచి క్రిందకి దూకి ఆత్మహత్య చేసుకుందిట.

-విమలారామం



తలుపు మూసుకున్నాడు శ్రీకాంత్.

★★★

ఏదో విధంగా తన భర్త దృష్టి ఆమెమీదనుండి మళ్లించగలిగితే అంతే చాలనుకుని, శ్రీకాంత్ లేటుగా వస్తే 'దానితో ఎక్కడ తిరిగొచ్చారు', అని, 'ఆకలిగా లేదు' అంటే 'ఏం దానితో బయట తినొచ్చారా' అని, రాత్రి నిద్రపట్టక పక్కమీద అసహనంగా దొర్లుతుంటే 'దాని ఆలోచనలు మాని బుద్ధిగా పడుకోండి, నిద్ర అదే వస్తుంది' అంటూ సూటిపోటి మాటలతో స్వర్ణ శ్రీకాంత్‌ని వేధించసాగింది.

ఐతే వనజ చెప్పినట్లుగా తాననుకున్నట్లుగా ఈ పద్ధతి అంత ఫలితాన్ని ఇవ్వలేదు. పరిస్థితిలో మార్పు లేకపోగా కొత్త పరిణామాలు చోటుచేసుకున్నాయి.

శ్రీకాంత్ ఇదివరకులా ఆఫీసు అయిన వెంటనే ఇంటికి రావడంలేదు. తన మాటలకు రిటార్ట్‌గా 'ఔను దానితోనే తిరిగొచ్చాను. అయితే ఏమిటట? ఏం చేస్తావు?' అని డైరెక్టయిపోతున్నాడు.

ఇద్దరి మధ్యా పెద్ద అగాధమే ఏర్పడింది. మాటామంతీ లేదు. అయితే గియితే గొడవ తప్ప.

ఆరోజు శ్రీకాంత్ రావడం బాగా ఆలస్యమయింది. దాదాపు పదవుతుండగా వచ్చాడు.

ఎప్పుడూలేనిది ఈరోజు ఇంత ఆలస్యంగా వచ్చాడేమిటా అనుకుంటూన్నంతలోనే అతడి దగ్గర నుంచి గుప్పున వాసన వచ్చింది. ఇదివరకెన్నడూ లేని ఈ కొత్త అలవాటుతో స్వర్ణ బెంబేలెత్తిపోయింది.

మగవాళ్లు మనశ్శాంతి కోసం మందు తాగుతారని చెప్పుకోగా వింది. తను అతడికి మనశ్శాంతి లేకుండా చేసిందనేది వాస్తవం. తద్వారా సెటప్ పీడ వదులుతుందని తను ఆశించింది.

కానీ ఇలా కీడు ఎదురవుతుందనుకోలేదు. ఒక సమస్యను పరిష్కరించుకునే దిశలో ఆ సమస్య పరిష్కారం మాట అటుంచి మరో కొత్త సమస్య ఎదురుకావడం స్వర్ణకు మింగుడుపడలేదు.

స్వర్ణకేం చేయడానికి పాలుపోకుండా ఉంది. తన సంసారం ఏమైపోతుందోననే దిగులు పట్టుకుంది.

ఈ అపార్ట్‌మెంట్‌కి తామొచ్చి రెండునెలలవుతోంది. వచ్చిన కొద్దిరోజులకే అందరూ తమది అన్యోన్య దాంపత్యమని, చిలకాగోరింకల్లా ఉంటారని అంటుంటే విని మురిసిపోయేది. శ్రీకాంత్ తనని ఎంతగానో ప్రేమించేవాడు. తనకైతే అతడే సర్వస్వం.

అలాంటిదిప్పుడు తమ అన్యోన్యతమీద ఎవరి కళ్ళు పడ్డాయో...థర్డ్ పర్సన్ ఎంట్రీతో తమ సంసారం అతలాకుతలమైపోయింది. ఏదైనా అద్భుతం జరిగి తన భర్త ఆ వగలాడిని విడిచిపెట్టేసి మునుపటిలా తననే ప్రాణంగా ప్రేమించే భర్తలా మారిపోతే ఎంత బావుండును అనుకుంది.

ఒక దశలో 'అసలు వనజ తనకీ విషయం చెప్పకపోయినా బావుండేదేమో' అని కూడా అనుకుంది.

★★★

ఆదివారం!

టిఫిన్ చేసి బయటకెళ్లిపోయాడు శ్రీకాంత్.

ఆదివారమొస్తే "ఏంటోయ్ వారంరోజులు నువ్వే చేస్తావ్. ఈరోజు కూడా నీకు కాస్త రెస్టు లేకపోతే ఎలా? నువ్వలా కూర్చో. వంట సంగతి నేను చూస్తాను" అంటూ వంటింట్లో జొరబడి తనకి సహాయం చేసే భర్త ఇప్పుడు ఇంట్లో తనొకత్తెనున్నాననే స్పృహన్నదే లేనట్లుగా తన మానాన తను బయటకి వెళ్లిపోతుంటే 'దీనికంతటికి కారణం ఆ వగలాడే కదా' అనుకుంటూ పళ్ళు నూరుకుంది.

పుట్టింట్లో చెబితే వాళ్లు అతడిని నిలదీసి తన సంసారాన్ని చక్కబరిచే వీలుంది.


కానీ వాళ్లకి విషయం తెలిస్తే వాళ్లెంత బాధపడతారోనన్న దిగులుతోపాటు తర్వాత తన భర్త మారినా ఆ మచ్చ మిగిలిపోతుంది అన్న ఆలోచనా ఉంది. ఈ సమస్యని తనెవరికి చెప్పుకోగలదు? ఎవరు దీనికి పరిష్కారం చెప్పగలరు?

లేదంటే తనే డైరెక్టుగా ఆ వగలాడిని కలిసి ఎడాపెడా వాయించేస్తేనో!

కాలింగ్ బెల్ మోగుతుండడంతో లేచి వెళ్లి తలుపు తీసింది.


"ఏమే అమ్మాయ్ ఎలా ఉన్నావ్?" అంటూ సుబ్బలక్ష్మి బామ్మగారు లోపలికొచ్చింది. అదే అపార్ట్‌మెంట్లో కింది ఫ్లాట్‌లో కొడుకు దగ్గర ఉండేవారు బామ్మగారు.

కొడుకు ఆఫీసుకు దగ్గర్లో ఫ్లాట్ కొనుక్కోవడంతో తను ఊరెళ్లడానికి



## అవకాశం

జివిజి రాజు నిర్మాణ సారధ్యంలో నిర్మాణమవుతున్న చిత్రాలు బాక్సాఫీస్ హిట్ అవుతున్నాయి. ఉదయ్ శంకర్ దర్శకత్వంలో రణం హీరో గోపీచంద్ 'రారాజు'గా జనం ముందుకు రాబోతున్నాడు. పేరుకు తగ్గట్టుగా మంచి కథని ఎంపికచేసుకున్న దర్శకుడు ఈ చిత్రంలో మీరాజాస్మిన్‌ని హీరోయిన్‌గా తీసుకున్నారు. పందెంకోడి వంటి చిత్రాల్లో నటించిన మీరా జాస్మిన్ ఆతరహాలోనే ఈ చిత్రంలో మంచి నటనని ప్రదర్శించనుంది.



ముందే ఇక్కడ్నుంచి ఖాళీ చేసి వెళ్లారు.

స్వర్ణ, శ్రీకాంత్ ఈ ఫ్లాట్‌కొచ్చిన కొద్దిరోజులకే బామ్మగారితో పరిచయం పెరిగింది.

అన్యోన్యంగా ఉండే స్వర్ణ, శ్రీకాంత్ అంటే బామ్మగారికెంతో ఇష్టం. కొడుకు కోడలూ ఆఫీసుకు వెళ్లిపోగానే పని పూర్తి చేసుకుని స్వర్ణ దగ్గరకొచ్చేది. సాయంత్రంవరకూ కాలక్షేపం చేసేది మధ్యాహ్నం భోజనానికి కూడా వెళ్లాల్సి వచ్చేదికాదు.

బామ్మగారిని చూడగానే స్వర్ణకు ప్రాణం లేచొచ్చినట్లయింది. తమ సమస్యలో చిక్కుపడి అసలు బామ్మగారి సంగతే తను మర్చిపోయింది.

రేపింది. దాని సలహా మేరకు నడుచుకుని సూటిపోటీ మాటలతో నీ భర్తను వేధిస్తూ ఇంట్లో మనశ్శాంతి లేకుండా చేస్తున్నా కూడా ఇంకా ఇంటికి వస్తున్నాడు అంటే సెకండ్ సెటప్ లాంటిదేమీ లేదనే అర్థం. ఇక నీ సంసారాన్ని చక్కదిద్దుకోవడం నీ చేతుల్లోనే ఉంది'' అంటూ లేచి "ఊరికనే పలకరించి వెళ్దామని వచ్చాను. ఇంకా చాలామందిని కలవాలి. వస్తూ వుంటానులే. అబ్బాయి విషయంలో నువ్వు నిశ్చింతగా ఉండు. ఆ వనజకు వీలైనంత దూరంగా ఉండు'' అంటూ వెళ్లిపోయింది బామ్మగారు.

'మనుషులు ఇలా కూడా ఉంటారా? ఆ వనజ నా కొంప ముంచిందికదా. నా వేధింపులకు ఆయనెంత నలిగిపోయి ఉంటారో?' అనుకుంటూ తేలికప

...వెళ్లి ఉండవచ్చు. దాంతో నీకు అనుమానం బలపడింది. భార్యాభర్తల మధ్య నమ్మకముండాలి. అసలు పనిగట్టుకుని ఈ విషయాన్ని నీకు చెప్పినవాళ్లెవరో చెప్పు? వనజగానీ కాదు కదా?'' అంది సందేహంగా.

బామ్మగారి నోటివెంట వనజ పేరు విని ఆశ్చర్యపోతూ "ఔను వనజే. కానీ అంత ఖచ్చితంగా ఎలా ఊహించారు?'' అంది.

బామ్మగారు చిన్నగా నవ్వి "ఆ వనజ గురించి నీకు తెలీదు. దాని గురించి ముందుగా నిన్ను హెచ్చరించి వుంటే పరిస్థితిని ఇంతవరకు తెచ్చుకునేదానివి కాదు'' అంది.

బామ్మగారికేసి విస్తుపోయి చూసింది స్వర్ణ.

"వనజ మొగుడ్ని వదిలేసి పుట్టింట్లోనే ఉంటోందని నీకు తెలుసుకదా. దానికి కారణం ఏమిటో ఎవరికీ తెలియదు. మొగుడొట్టి తిరుగుబోతని చెబుతుంది ఎవ్వరైనా అడిగితే. అదెంతవరకు నిజమో దానికే తెలియాలి. మొగుడిని వదిలి పుట్టింట్లో వుంటున్న ఆ వనజకు సుఖంగా కాపురం చేసుకునే దంపతులను చూస్తే కడుపుమంట. కళ్లల్లో నిప్పులు పోసుకుంటుంది. వచ్చిన సంసారాల్లో చిచ్చు రేపితేగానీ దానికి తృప్తి ఉండదు. మీ ఆయన తన కొలీగ్‌ని డ్రాప్ చేయడాన్ని చూసిన దానికి చక్కటి అవకాశమయింది. నీలో అనుమానమనే విషబీజాలను నాటింది'' అంది బామ్మగారు.

బామ్మగారి మాటలతో ఖంగుతింది.

'వార్నీ..తన శ్రేయస్సు కోరుతున్నదానిలా ఎంతగా నటించింది' అనుకుంటూ అమితాశ్చర్యానికి గురయింది స్వర్ణ.

"ఒకవేళ నీ భర్త నిజంగా స్త్రీ లోలుడైతే నీచేత మాటలు పడుతూ మనశ్శాంతి లేకుండా ఇంకా నీతోనే ఎందుకుంటాడు. ఆ వనజ నీలో అనుమానం

...మోషన్

...ల ఫలితాలు మనిషికి ఎంతో ...డు మహేష్‌బాబుకి డబుల్ ...క అనూహ్యమైన విజయం ...వ్వడంతో రెండో ప్రమోషన్ ...రాడితో మహేష్ మంచి కాల



డబుల్ ప్రమో...

కెరీర్‌పరంగా, జీవితపరంగా వచ్చే అనుకు... సంతృప్తిని ఇస్తాయి. ఆ తరహాలోనే ఇప్పు... ప్రమోషన్ లభించింది. పోకిరీ రూపంలో ... లభిస్తే, నమ్రతా శిరోద్కర్ ఓ పిల్లాడికి జన్మ... లభించింది. గౌతమ్ అని పేరు పెట్టిన ఈ కు... క్షేమం పొందుతున్నాడు.

